## కౌంటింగ్ కు సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ,భవేష్ మిశ్రా**

**కౌంటింగ్ కేంద్రాల పరిశీలన**



3 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ



# అభ్యర్థుల్లో టెన్షన్...టెన్షన్

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- 2 నియోజకవర్గాల్లో నువ్వా..నేనా
- ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభం
- 14 టేబుల్ 21 రౌండ్లు లలో ఓట్ల లెక్కింపు



**మహబూబాబాద్, సూర్యప్రతినిధి డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)** గత రెండు నెలలుగా అసెంబ్లీ ఎన్నికల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడ నుంది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు పూర్తికాగా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజక వర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గ అభ్యర్థులతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలలో తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది. ఆదివారం ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుండగా ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు . మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోషల్ వెల్ఫర్ గురుకులంలో 14 టేబుల్ 21 రౌండ్ల వారిగా ఈవియం లో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మూడు అంచల భద్రత వ్యవస్థతో కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు ప్రారంభం అవుతుండగా, మధ్యాహ్నం వరకే పూర్తిస్థాయిలో విజేత ఎవరో స్పష్టమవుతుంది. ఈ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏ పార్టీకి అనుకూలిస్తుందో పోటా పోటీగా ఎన్నికలు జరిగాయి. ఎవరు గెలుపొందిన సల్ప మెజార్టీతోనే గెలుపొందించొచ్చు నని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.



## ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం...

### వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ ప్రావీణ్య... -కౌంటింగ్ ఏర్పాట్ల పై వివరణ...

**వరంగల్ జిల్లా బ్యూరో డిసెంబర్ 02 మేజర్ న్యూస్** (సూర్య)ఆదివారం (నేడు) జరిగే ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం చేసినట్లు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ సందర్భం గా డి ఈ ఓ మాట్లాడుతూ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ ఆఫ్ పోలింగ్ ఆదివారం ఉ.5 గం.లకు అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారుల సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని, శనివారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరిగిందని, కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చామని అన్నారు. వరంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను ఎనుమాముల మార్కెట్ లోని గోడౌన్ నెం 17 వద్ద ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు 14 టేబుల్స్ పైన లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని,అదనంగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించడానికి ప్రతి 500 పోస్టర్ బ్యాలెట్స్ కు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు ఉంటుందని, ప్రతి ఒక టేబుల్ కు



ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని,వారికి ఆర్ ఓ ద్వారా గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరిగిందని, పోలింగ్ ఏజెంట్స్ ,సిబ్బంది కి వేరు వేరు ప్రవేశ ద్వారాల నుండి అనుమతించ బడునని,జిల్లాలోని 3 నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్ కోసం సుమారు 250 మంది అధికారులు విధి నిర్వహణలో ఉంటారని, ప్రతి టేబుల్ కు ఒక సూక్ష్మ పరిశీలకుడు, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని అన్నారు. సెక్యూరిటీ పరిశీలన అనంతరం ఉ 7 గం.లకు లోపలికి అనుమతించ బడతారని, ఆబ్జార్వర్, ఆర్ ఓ లు తప్ప ఎవరికీ కౌంటింగ్ హాల్ లోకి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని, బయట ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ వద్ద అందజేసి లోపలికి రావాల్సి ఉంటుందని, పెన్ పెన్సిల్ పేపర్ తప్ప ఏమి కుడా కౌంటింగ్ సెంటర్ లోకి అనుమతించ బడవని, భద్రత కు సంబంధించి పోలీస్ వారి సహకారం తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయబడిందని తొలి అంచెలో భాగం గా కార్లు,వాహనాలు అక్కడే పార్క్ చేయాల్సి ఉంటుందని, రెండవ అంచేలో స్టేట్ ఆర్మ్డ్ ఫోర్స్ (రాష్ట్ర బలగాలు) ఏర్పాటు ఉంటుందని,ఇక సెల్ ఫోన్ ఉందా లేదా తనిఖీ జరుగుతుందని ఎలాంటి వస్తువులు వెంట తీసుకువెళ్లడం లేదు అని ధృవీకరణ జరిగిన తర్వాతే అనుమతిస్తారని ,మూడో ఆంచెలో కేంద్ర బలగాలు (సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్) వారు కూడా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతించ బడుతారని అన్నారు. ఉ.6 గం.లకు ఆబ్జార్వర్, అభ్యర్థుల సమక్షం లో స్ట్రాంగ్ రూం తెరవడం జరుగుతుందని, ఉ.8 గం.లకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, తదుపరి తొలి రౌండ్ లెక్కింపు ప్రారంభం అవుతుందని,అనంతరం రౌండ్ ల వారిగా లెక్కింపు జరుగుతూ ఫలితాలు ఆర్ ఓ ధృవీకరణ (సంతకం) ద్వారా మీడియా కు



అందజేయబడతాయని, జిల్లా పరిధి లోని నర్సంపేట 21 రౌండ్ లు, వర్ధన్న పేట 20 రౌండ్లు, వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి 17 రౌండ్ ల లెక్కింపు జరుగుతుందని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. అంతకుముందు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్. షణ్మగ రాజన్ నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో కౌంటింగ్ ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్ ఓ లు షేక్ రిజవ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖెడే, కృష్ణ వేణి, ఏ ఆర్ ఓ లు , నోడల్ అధికారులు ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

## అనుమతితోనే సంబురాలు చేసుకోవాలి

గంగారం మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ 02 : ఇంకా 144 సెక్షన్ అమలులో ఉంది. అనుమతి లేకుండా సంబురాలు చేసుకోవాలి.తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంది. అలాగే డిసెంబర్ 3 నా కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు 144 సెక్షన్ కొనసాగుతోంది. అని గంగారం పోలీస్ శాఖ పేర్కొంది. ఎవరైనా సంబురాలు చేసుకోవాలి అనుకుంటే ముందస్తు అనుమతి పొందాలన్నారు.

## మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు దాతృత్వం...



**మృతుని కుటుంబానికి పరామర్శ...**
**స్నేహితులతో కలిసి ఆర్థిక సహాయం అందజేత...**

కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం దన్నసరి గ్రామానికి చెందిన మరికంటి సత్యానందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు శనివారం మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు తన స్నేహితులతో కలిసి మృతుడు సత్యానందం కుటుంబ సభ్యులకు రూ. 22,500 ఆర్థిక సహాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వోలం ఉపేందర్ రావు, షేక్ మహమ్మద్ అలీ, లెంకలపల్లి చంద్రయ్య, లక్కాకుల నరసయ్య, ఇంద్రారెడ్డి,లక్ష్మయ్య,శాస్త్రీ,తాటికొండ సత్యం, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలంలో 144 సెక్షన్ అమల్లో

ఇనుగుర్తి డిసెంబర్ 2  మేజర్ న్యూస్ ( సూర్య)
కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీ లీడర్లకు మరియు ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా రేపు అనగా 3.12.2023 రోజున ఓట్ల లెక్కింపు జరుగుతుంది.కావున ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలులో ఉంది.కాబట్టి ఎలక్షన్ కమిషన్ అనుమతి లేకుండా ౖ ఎలాంటి ర్యాలీలు నిర్వహించకూడదన్ను డీజెలు ఉపయోగించారాదు
-బాణసంచా కాల్చడం గాని చేయకూడదు
- నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరాదు
- ఎటువంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదు
-తర్వాత ఎలక్షన్ కమిషన్ అనుమతితో మాత్రమే విజయోత్సవం ర్యాలీ నిర్వహించుకోవలెను
- నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునుకోగిల తిరుపతి
సబ్ ఇన్స్పెక్టర్.కేసముద్రం



## గూడూరు మండలంలో 144 సెక్షన్



**పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం.**
**ఎస్సై రాణా ప్రతాప్**

గూడూరు,డిసెంబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)
పోలీస్ నిబంధనలు అతిక్రమించి సంబరాలు చేసుకున్నా  బాణసంచా పేల్చి ర్యాలీ తీసిన కేసులు నమోదు చేస్తామని గూడూరు ఎస్సై రాణా ప్రతాప్ , హెచ్చరించారు. శనివారం, గూడూరుపోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో ఎస్సై రాణా ప్రతాప్  మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలమంతా 144 సెక్షన్ విధించబడినది అన్ని రాజకీయ పార్టీల నాయకులు గెలుపు ఓటములను  సహజంగా తీసుకోవాలని అన్నారు. గెలిచినవారు వారి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు వారి అనుచరులు ఎవరైనా గుంపులుగా ర్యాలీ తీసిన ,బాణాసంచ కాల్చిన, నినాదాలు చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. 144 సెక్షన్ ఉన్నందుకు కారణంగా నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదు అన్నారు. 24 గంటల అనంతరం పోలీస్ పర్మిషన్ తీసుకొని ర్యాలీలు సంబరాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. అప్పటివరకు ఎవరు నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి  సంబరాలు చేసుకోవద్దన్నారు. రూల్స్ అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఎస్సై రాణా ప్రతాప్ అన్నారు

## మహిళా సంఘాలను బ్లాక్మెయిల్ చేస్తన్న సి.ఎ.లు

**సహకరించుకుంటూ చోద్యం చూస్తున్న మండల అధికారులు మేము చెప్పిందే వేదం అంటున్నారు.**
**దళిత కాలనీలకు మేము రాము అంటున్న సీఏలు**



**ఇనుగుర్తి డిసెంబర్ 2 మేజర్ న్యూస్( సూర్య )**

ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో మహిళా సహకార సంఘాలను నడిపిస్తున్నటువంటి. గ్రామంలో ఒక్క . సి .ఏ చేస్తున్నటువంటి దందా దళారిని తలపిస్తున్నాయి, వివరాల్లోకి వెళితే మహిళా సంఘాల నాయకులు సంఘాల మెంబర్లు ఇబ్బందులు సీఏలతో పడుతున్నటువంటి ఘటన గతంలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే కాగా అదే బాటలో కొత్త సీఏలుగా ఏర్పడినటువంటి వీరు కూడా అదే బాటలో నడుస్తున్నటువంటి తతంగాన్ని మహిళా సంఘాలు రుచి చూస్తున్నారు . విషయానికి వస్తే మహిళా సంఘాలకు ఉన్నటువంటి డ్రెస్ కోడ్ అని చెప్పి వారి దగ్గర 500 నుంచి 600 తీసుకున్నట్లుగా మహిళా సంఘాల వారు సభ్యులు కిక్ అనకుండా డబ్బులు చెల్లించవలసిందే . బ్యాంకు లింకేజీలో సంఘాల వారికి లోన్ ఇప్పించినట్లయితే పర్సంటేజీ ఒక లక్ష కు 2000 నుంచి 3000 వరకు ఇవ్వవలసిందే లేని ఎడల సంఘంలో ఉన్న అధ్యక్ష ఉపాధ్యక్షులను తొలగిస్తాను అని చెప్పి బెదిరించిన సంఘటనలు తొలగించిన సంఘటనలు కూడా ఉన్నాయి. దళిత మహిళా సంఘాల విషయాలకు వస్తే మేము దళిత ఇండ్లలోకి రాము దళితులు మా దగ్గరికి వచ్చి వారి లెక్కలు చూపించుకోవాలి తప్ప ఆ వాడలో కి నేను రాను అంటున్న ఘటనలు. ఆ వాడలో తాగుబోతులు ఉంటారు అని అంటున్న వైనం ఏ రోజు కూడా దళిత వాడల్లో ఏ ఒక్క సీఏ మీటింగు ఏర్పరిచినటువంటి సంఘటనలు లేవు. ఇంత తతంగం జరుగుతున్న కూడా మహిళా సంఘాల సహకార అధికారుల కనుసంధానాల్లో నడుస్తున్నాయి కాబట్టి సామాన్య ప్రజలమైన మేము ఏమి చేయగలము అని గ్రామాల్లో ప్రజలు వాపోతూ ఆ బాధను వారు వారి తో చర్చలుగా  చెప్పుకుంటున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి .

## కాంగ్రెస్ పార్టీవిజయోత్సవ సభకు అందరూ సంసిద్ధం కావాలి



**.మండల అధ్యక్షుడుగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్**

నెల్లికుదురు డిసెంబర్ 2 మేజర్ న్యూస్(సూర్య) నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో అత్యధిక మెజారిటీ ఓట్లుకాంగ్రెస్ పార్టీకి వచ్చాయని,కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభకుఅందరూ సంసిద్ధం కావాలనికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో డిసిసిఉపాధ్యక్షులు గూగులోతు బాలాజీనాయక్ నాయినిసత్యపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శికాసం లక్ష్మారెడ్డి తో కలిసి మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేవాడు కాదు ప్రజలను బతికించేవాడుకావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు సహకరించారనిఅన్నారు.రేపు జరిగే ఓట్ల లెక్కింపులోమెజారిటీతో గెలిచేదికాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికినప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,పట్టణ అధ్యక్షులు రత్నపురంయాకయ్య,నాయకులు పెరుమాండ్లగుట్టయ్య గౌడ్,పట్నంశెట్టి నాగరాజు,జిలకర యాలాద్రి,భోజ్యానాయక్,దాసరి ప్రకాష్,మద్ది రాజేష్,గోగుల అశోక్,ఇట్టే దేవేందర్ రెడ్డి,గోగుల మల్లయ్య,వివిధ గ్రామాల అధ్యక్షులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్ తరాలకు అందించవచ్చు

**ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కవిరాజ్**

నెల్లికుదురు డిసెంబర్ 2 మేజర్ న్యూస్(సూర్య)పర్యావరణ కాలుష్యంతో భవిష్యత్ తరాలకు ప్రమాదంమనికళాశాలఇన్చార్జ్ ప్రిన్సిపాల్ బంటు కవిరాజ్అన్నారు. శనివారం మండలకేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలోజాతీయ కాలుష్య నివారణ దినోత్సవ అవగాహన సమావేశం నిర్వహించారు.అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుందని దీని వల్ల భవిష్యత్ తరాలు పెను ప్రమాదంలో చిక్కుకునే పరిస్థితులు ఉన్నాయని,సకల సృష్టికి జీవనాధరమైన గాలి, నీరు, ధరిత్రిని కలుషితం చేస్తూ పోతే భవిష్యత్ అంధకారం అవుతుందని తెలిపారు. కాలుష్యంతో జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు అభివృద్ధి పేరుతో పర్యావరణానికి ముప్పు వాటిలే పనులు చేయొద్దని, పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, వృక్ష సంపద ఇవ్వగలమని తెలిపారు. ఢిల్లీ లాంటి ప్రధాన నగరాలు వాయు కాలుష్యంతో కొట్టుమిట్టాడుతున్నాయని, కాలుష్య నియంత్రణకు దీర్ఘకాలిక వ్యూహాల అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రత్వాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ నియంత్రణ , పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.రామ్మూర్తి, పి.వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు, కె.సతీష్, డి.యాకన్న, కె.స్పందన అధ్యాపకేతర బృందం గౌరీ, లక్ష్మణ్, సైదా, ప్రదీప్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# లెక్కింపుకు సర్వం సిద్ధం

### ములుగులో తొలిసారి కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు లెక్కింపు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్








**ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 1 (మేజర్ న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఆదివారం ప్రారంభం కానుంది. ములుగు జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించడం ఇదే మొట్టమొదటిసారి. 1952లో ములుగు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి 2014 వరకు ఉమ్మడి జిల్లా కేంద్రమైన వరంగల్ లోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. జిల్లాల విభజన తర్వాత 2014లో భూపాలపల్లి జిల్లా పరిధిలో ములుగు ఉండడంతో 2018లో భూపాలపల్లిలో కౌంటింగ్ ను ఏర్పాటు చేశారు. అయితే ములుగు జిల్లా కావడంతో తొలిసారిగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కలెక్టరేట్ ఆవరణలో చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాం పక్కన ములుగు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి స్వయంగా పరిశీలించారు. కౌంటింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమీక్షించుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కౌంటింగ్ ఏర్పాట్ల పై వివరణ



**ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)**

ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మూడవ రాండమైజేషన్ ఆఫ్ పోలింగ్ ఆదివారం ఉదయం 5 గంటలకు అబ్జర్వర్, రిటర్నింగ్ అధికారి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని, శనివారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరిగిందని, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చామని అన్నారు. ములుగు నియోజకవర్గం సంబంధించి కలెక్టరేట్ ఆవరణంలోని ఈవీఎం గోడౌన్ వద్ద ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు 14 టేబుల్స్ పైన లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని, అదనంగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించడానికి ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు ఉంటుందని, ప్రతి ఒక టేబుల్ కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి ఆర్ ఓ ద్వారా గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరిగిందని వివరించారు. ప్రతి టేబుల్ కు ఒక సూక్ష్మ పరిశీలకుడు, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని అన్నారు. సెక్యూరిటీ పరిశీలన అనంతరం ఉదయం 7 గంటలకు లోపలికి అనుమతించ బడతారని, ఆబ్జార్వర్, ఆర్ఓ లు తప్ప ఎవరికీ కౌంటింగ్ హల్ లోకి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని, బయట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ వద్ద అందజేసి లోపలికి రావాల్సి ఉంటుందని, పెన్ పెన్సిల్ పేపర్ తప్ప ఏమి కుడా కౌంటింగ్ సెంటర్ లోకి అనుమతించ బడవని, భద్రతకు సంబంధించి పోలీస్ వారి సహకారంతో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయబడిందని తొలి అంచెలో భాగంగా కార్లు, వాహనాలు అక్కడే పార్క్ చేయాల్సి ఉంటుందని, రెండవ అంచేలో స్టేట్ ఆర్మ్డ్ ఫోర్స్ (రాష్ట్ర బలగాలు) ఏర్పాటు ఉంటుందని, ఇక సెల్ ఫోన్ ఉందా లేదా తనిఖీ జరుగుతుందని ఎలాంటి వస్తువులు వెంట తీసుకువెళ్లడం లేదు అని ధృవీకరణ జరిగిన తర్వాతే అనుమతిస్తారని, మూడో ఆంచెలో కేంద్ర బలగాలు (సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్) వారు కూడా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతించ బడుతారని అన్నారు. ఉదయం 5 గంటలకు ఆబ్జార్వర్, అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూం తెరవడం జరుగుతుందని, ఉ.8 గం.లకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, తదుపరి తొలి రౌండ్ లెక్కింపు ప్రారంభం అవుతుందని, అనంతరం రౌండ్ ల వారిగా లెక్కింపు జరుగుతూ ఫలితాలు ఆర్ఓ ధృవీకరణ (సంతకం) ద్వారా మీడియా కు అందజేయబడతాయని, జిల్లాపరిదిలోని ములుగు నియోజక వర్గానికి 22 రౌండ్ ల లెక్కింపు జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్ఓ అంకిత్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

## రేపు మండలంలో 144 సెక్షన్ విధించబడినది

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్**

వర్ధన్నపేట ప్రతినిధి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య )



అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలుబడునున్న సందర్భంగా వర్ధన్నపేట మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా మండలంలో 144 సెక్షన్ విధించబడినదని అన్నారు. కావున ర్యాలీలు డి జే లు బాణా సంచాలు పేల్చడం నలుగురి కంటే ఎక్కువ మంది గుమ్మిగూడడం నిషేధించబడింది. 24 గంటల తర్వాత పర్మిషన్ తీసుకొని సంబరాలు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ 144 సెక్షన్ ను దృష్టిలో ఉంచుకొని నిబంధనకులోబడి ప్రవర్తించాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ల

## కౌంటింగ్ కు సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ,భవేష్ మిశ్రా కౌంటింగ్ కేంద్రాల పరిశీలన**




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్,02 మేజర్ న్యూస్: 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా (108) భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నికల కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు..భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారు..అనంతరం ఆదివారం జరగబోయే కౌంటింగ్ పై వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన ,సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.నవంబర్ 30న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గం వ్యాప్తంగా 317 పొలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 2,24,432 ఓట్లు పోలయ్యాయని 82.02 శాతం పోలింగ్ నమోదైందనీ తెలిపారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల తో కౌంటింగ్ కు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రేపు ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని దాదాపు 1345 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రాగా 3 టేబుల్స్ ఏర్పాటు చేసి వాటిని లెక్కించడం జరుగుతుందని. అనంతరం ఉదయం 8:30 నుండి ఈవీఎంల ద్వారా నమోదైన ఓట్లను లెక్కించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల కౌంటింగ్ హాల్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేసి 23 రౌండ్ల లో ఓట్ల లెక్కింపు జరుపుతారని ప్రతి టేబుల్ దగ్గర ముగ్గురు అధికారులను ఒక మైక్రో అబ్జర్వర్ ను నియమించడం జరిగిందని వీరితోపాటు కౌంటింగ్ హాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల అబ్జర్వర్ పరిశీలిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రమాదేవి , ఎన్నికల నోడల్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా

**కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడ్డ వారికి ధన్యవాదాలు..**
**భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 02 మేజర్ న్యూస్:** నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాననిగడిచిన కొన్ని నెలలుగా ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి, పగలనక, రాత్రనక కష్టపడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించి, సహకరించిన ప్రతి ఒక్కరికీ, పేరుపేరునా తన ధన్యవాదాలు తెలుపుతున్నట్లుభూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు, వైఎస్ఆర్టీపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఇతర ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ లో ఎక్కువ సంస్థలు కాంగ్రెస్ కే పట్టం కట్టాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. గడిచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారని ఈ సందర్భంగా కొనియాడారు. మీ కష్టం, శ్రమ వృథా కాలేదన్నారు. భూపాలపల్లిలో కూడా కాంగ్రెస్ పార్టీయే భారీ మెజారిటీతో గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ కొంతమంది ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్ గా పనిచేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేదిలేదన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలే.. కానీ, ఏకపక్షంగా వ్యవహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పట్టణ కౌన్సిలర్లు కురిమిళ్ళ రజిత – శ్రీనివాస్, ముఖ్య నాయకులు క్యాతం సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

# ఉత్కంఠకు నేడు తెర...

**అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్**
**గెలుపుపై ఎవరి ధీమా వారిదే**
**కీలకంగా మారనున్న పోస్టల్ బ్యాలెట్లు**
**ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభం**
**14 టేబుల్ 22 రౌండ్లు లలో ఓట్ల లెక్కింపు**



**ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)**
గత రెండు నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు పూర్తికాగా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులతో పాటు ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలలో తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది. ఆదివారం ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుండగా ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 14 టేబుల్ 22 రౌండ్ల వారిగా ఈవియం లో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మూడు అంచల భద్రత వ్యవస్థతో కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు ప్రారంభం అవుతుండగా, మధ్యాహ్నం వరకే పూర్తిస్థాయిలో విజేత ఎవరో స్పష్టమవుతుంది. కాగా ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

# గెలుపే లక్ష్యంగా పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరున ధన్యవాదములు..

**బయ్యారం ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు..**
**అధికారంలో రాగానే సమిష్టిగా పనిచేయాలి..**
**కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ..**



బయ్యారం డిసెంబర్ 2 మేజర్ న్యూస్( సూర్య ): బయ్యారం మండల కేంద్రంలో స్థానిక %==% సర్వీస్ సెంటర్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కోరం కనకయ్య గెలుపుకై అహర్నిశలు కష్టపడి గెలుపే లక్ష్యంగా పనిచేసిన గ్రామస్థాయి కార్యకర్త నుండి మండల స్థాయి నాయకుల మరియు ప్రజాప్రతినిధి వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు. హస్తం గుర్తుపై ఓట్లు వేసి డబ్బు, మద్యం,ఇతర ప్రలోభాలకు గురి కాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అండగా నిలిచి ఓట్లు వేసిన రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యాపారస్తులకు, యువతి,యువకులకు,ఉద్యోగస్తులకు,నిరుద్యోగులకు ,మహిళలకు, వివిధ ప్రజా సంఘాల నాయకులకు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి తమ విలువైన ఓటు హక్కును కాంగ్రెస్ అభ్యర్థి కి వేసిన మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేశారు..

## నేడు సంగెం మండలంలో 144 సెక్షన్ అమలు

**సంగెం ఎస్సై భరత్**




సంగెం: డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): నేడు అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ సంగెం మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో అమలులో ఉంటుందని ఎస్ఐ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు గాని,డీజేలు గాని, బాణసంచాలు కాల్చడం గాని చేయకూడదు నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరాదు ఓట్ల లెక్కింపు ఫలితాల తర్వాత ఎలక్షన్ కమిషన్ అనుమతితో మాత్రమే విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకోవచ్చని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై భరత్ హెచ్చరించారు.

## బర్త్ డే ఫంక్షన్ కు హాజరైన రైతుబంధు అధ్యక్షులు



సంగెం: డిసెంబర్ 2,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన ఎనపోతుల సుధాకర్ మనుమడు శ్రీయన్స్ బర్త్డే శనివారం హన్మకొండ వడ్డేపల్లి లోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ బర్త్ డే ఫంక్షన్ కు రైతు బంధు మండల అధ్యక్షులు కందకట్ల నరహరి హాజరై శ్రీయాన్స్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దానం స్వామి, శంకర్,శ్రీను, మోహన్,సుధాకర్, హరి, నాగేశ్వర్ రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలు నిషేదం

**– నర్సంపేట పోలీసులు**

**నర్సంపేట ప్రతి నిధి: (మేజర్ న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని సందర్బంగా ఎలక్షన్ కోడ్ 144 సెక్షన్ అమలులో ఉన్నందున నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, విజయోత్సవ వేడుకలు గాని ఎట్టి పరిస్థితుల్లో జరుపుకోరాదని నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ అన్నారు .బాణా సంచా పేల్చకూడదని,డీ జె సౌండ్స్ పెట్టకూడదని,ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేయరాదని,గుంపులు గుంపులుగా తిరగరాదని,
బైకు ర్యాలీలు గాని, ఇతరాత్ర ఎటువంటి ర్యాలీలు చేయకూడదని, గెలిచిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు విజ్ఞత పాటించాలని,ఓటమి చెందిన వారి పార్టీ అభ్యర్థుల, కార్యకర్తల, అభిమానుల ఇళ్ల ముందు ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్గొనరాదని అన్నారు.పై నియమాలను ఉల్లంగించినచో చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

